


నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.

సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి శుక్రవారం 13-03-2026 సంపుటి: 01 సంచిక : 268 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Friday 13-03-2026 Volume :01 Issue: 268 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani






Contact Number 9059328777


## 14 నుంచి పదోతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

**హైదరాబాద్ మార్చి12 (నేటి దర్శిని):**

పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు.



-మిగతా 2 లో

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మ్యూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్న షెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక



**ముంబై, మార్చి12 (నేటి దర్శిని):**

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మ్యూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మ్యూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం.

-మిగతా 2 లో




## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

- స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం
- తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మార్చి12 (నేటి దర్శిని):**

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం

-మిగతా 2 లో

## ప్రపంచానికే వైద్య సేవలు అందించాలి

### ఆ దిశగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది

- ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మందుల ఉత్పత్తి
- మానవతా దృక్పథంతో వైద్యం అందించాలి
- ఏడాదిలో ఒక నెల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయాలి
- మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవ్వాలి
- మెడికవర్ ఆస్పత్రి 25వ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో సీఎం


**విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత**

**మణికొండ మార్చి12 (నేటి దర్శిని):**

విద్య, వైద్యం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచానికి వైద్య సదుపాయం అందించే కేంద్రంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మందుల ఉత్పత్తి రాష్ట్రంలోనే జరుగుతోందని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రపంచవ్యాప్తంగా నాలుగు కోవిడ్ టీకాలు ఉత్పత్తి అయితే అందులో మూడు టీకాలు మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేశామని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యులు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.వైద్యులు, వైద్య సిబ్బంది ప్రవర్తన ద్వారా కూడా రోగి ఎంతో ఉపశమనం పొందుతాడని అన్నారు.

-మిగతా 2 లో




## యుద్ధం ఆపేస్తాం

- కానీ మూడు షరతులున్నాయి
- యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే
- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

**టెహ్రాన్,**

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

-మిగతా 2 లో

## దేశంలో గ్యాస్ సంక్షోభం

- కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
- పరిస్థితులపై అధికారుల సమీక్ష




2 లో



## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి12 (నేటి దర్శిని):**

తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్

-మిగతా 2 లో

## తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

- తనకు ఎలాంటి భేదభావాలు లేవని ప్రకటన
- నిబంధనల మేరకే నడచుకున్నానని వెల్లడి



**న్యూఢిల్లీ**

విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరిగి స్పీకర్ స్థానంలోకి వచ్చారు. అలాగే ఆయన తన పనితీరుపైనా స్పందించారు. ప్రతి ఎంపీకి లోక్‌సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది' అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం

-మిగతా 2 లో


## ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రయివేటీకరించే కుట్ర

- మహాలక్ష్మి పథకం కింద రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేయాలి
- ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తా : మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ మార్చి12 (నేటి దర్శిని):**


రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తానని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ఆయన్ను కలిసి, ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని

-మిగతా 2 లో



## మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

**ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి**



- ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ మార్చి12 (నేటి దర్శిని):**

భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మ్యూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి.

-మిగతా 2 లో

## 14నుంచి పదోతరగతి పరీక్షలు

(మొదటి తరువాయి)

అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

(మొదటి తరువాయి)

హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

(మొదటి తరువాయి)

లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్టపికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

## తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

(మొదటి తరువాయి)

బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మూజువాణి ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయ్యేవరకు సభకు హాజరుకాకూడదని నిర్ణయించుకున్న స్పీకర్ అది వీగిపోగానే మళ్లీ యథావిధిగా తన బాధ్యతలు చేపట్టారు.

## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

(మొదటి తరువాయి)

సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# ప్రపంచానికే వైద్య సేవలు అందించాలి

(మొదటి తరువాయి)




రాష్ట్రంలో మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని, అప్పుడే ఆయా కుటుంబాలు పుష్టిగా ఉంటాయని సూచించారు. గురువారం రంగారెడ్డి జిల్లా నానక్‌రామ్‌గూడలోని ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలో మెడికవర్ ఆస్పత్రి 25వ బ్రాంచ్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్ రఘువీర్ రెడ్డి, మెడికవర్ ఆస్పత్రి చైర్మెన్ అనిల్ కృష్ణతో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం ప్రసంగించారు. మెడికవర్ ఆస్పత్రి 2014లో ప్రారంభమై 12 ఏండ్లుగా ఉత్తమ సేవలు అందించడం వల్లనే దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. మానవత్వంతో కూడిన వైద్య సదుపాయం అందించినప్పుడే రోగులు సంతృప్తి చెందుతారని తెలిపారు. 550 బెడ్లు, 18 ఆపరేషన్ థియేటర్లతో ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఫార్మా ఇండస్ట్రీలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మందుల ఉత్పత్తిలో మన రాష్ట్రానికి 40 శాతం వాటా ఉందన్నారు. వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రయివేట్ వైద్యులు కూడా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడాదిలో కనీసం ఒక నెల పనిచేయాలని అన్నారు. అప్పుడే వైద్యులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. హైదరాబాద్ దేశంలో ప్రముఖ హెల్త్‌కేర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన ఆస్పత్రుల స్థాపన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ఇటువంటి ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఎంతో సహాయపడతాయని తెలిపారు. మెడికవర్ ఆస్పత్రుల ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించామని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ.. 640-స్లైస్ సీటీ స్కాన్, వేగవంతమైన హార్ట్ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఖచ్చితమైన నిర్ధారణ చేసి రోగులకు సమయానికి చికిత్స అందించొచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.హరికృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారుతున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి వైద్య సేవల అవసరం పెరుగుతోందని, ఆ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డైరెక్టర్ డా. ఎ.ఆర్. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ఆధునిక వైద్య పరికరాలు, సమగ్ర వైద్య విధానాలతో ఈ ఆస్పత్రి రోగులకు వేగవంతమైన, సమర్థవంతమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

# యుద్ధం ఆపేస్తాం

(మొదటి తరువాయి)

పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# దేశంలో గ్యాస్ సంక్షోభం

### కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ పరిస్థితులపై అధికారుల సమీక్ష




**న్యూఢిల్లీ,**

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, ఢిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయి' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

### ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో

## ఆర్టీసీని ప్రయివేటీకరించే కుట్ర

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ఒకవైపు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతున్నారని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కొక్క విభాగాన్ని ప్రయివేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ప్రయివేట్ కంపెనీలతో ఏకంగా రెండు వేల బస్సుల సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నదని వివరించారు. ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ కంకణం కట్టుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీలను నేరుగా ఆర్టీసీకే ఇప్పించి, సంస్థ సొంతంగా బస్సులు కొనుగోలు చేసుకునేలా పథకంలో సవరణలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామంటూ ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. ఇపుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయమని విమర్శించారు. గత రెండేండ్లుగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయనీ, 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలో దాచుకున్న పొదుపు మొత్తాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 23 నెలలుగా వడ్డీ చెల్లించడం లేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ప్రయాణం పథకం సజావుగా సాగుతోందని డబ్బా కొట్టుకుంటున్న ప్రభుత్వం రద్దీకి సరిపడా కొత్త బస్సులు కొనడంలో, సిబ్బందిని నియమించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సిబ్బంది కొరతతో ఉన్న కార్మికులపై తీవ్ర పని భారం పడుతోందనీ, ఆ ఒత్తిడి వల్ల కార్మికులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

(మొదటి తరువాయి)

ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హార్మూజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సిద్ధాంతమే పునాది...కార్యకర్తలే మన బలం:బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్

- **వరంగల్ లో ఘనంగా ప్రారంభమైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్**



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):**
వ్యక్తి సమాజం దేశం పరస్పర అనుసంధానం తోనే సమగ్ర అభివృద్ధికి సాధ్యమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలో నిర్వహించిన పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ మహా అభియాన్ మండల స్థాయి శిక్షణా శిబిరంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొనిజ్యోతి ప్రజ్వలనచేసి మొదటి కాలంశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అందించిన ఏకాత్మ మానవవాద సిద్ధాంతమే మన మార్గదర్శి, సమాజంలో చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందాలనే అంత్యోదయం లక్ష్యంగా మన ప్రతి నిర్ణయ ఉండాలన్నారు. కార్యకర్త – సమాజ వారధి కార్యకర్త అంటే కేవలం ఓట్లు సేకరించే వ్యక్తి కాదు, సమాజంలో విలువలను ప్రతిష్ఠించే ఒక చైతన్య శక్తిగా మారాలి అన్నారు. క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత,సామాజిక బాధ్యత అనే ఈ మూడే మన పార్టీని బలంగా నిలబెట్టే స్తంభాలని, పార్టీ నిర్మాణం కేవలం ఒక రాజకీయ వ్యవస్థ కాదు, అది ఒక చైతన్యవంతమైన ఆలోచనా ద్వారాసిద్ధాంత స్పష్టతతో, సేవాభావంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని, సిద్ధాంత బలం ఎక్కడ



ఉంటే స్థిరమైన విజయం అక్కడే సాధ్యమవుతుందని నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. పాశ్చాత్య విధానాల కంటే భారతీయ మూలాలను అర్థం చేసుకుని, ఆత్మనిర్భర భారత్ స్వాలంబన దిశగా పయనించాలని ఆయన బోధించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రశిక్షణ అభియాన్ కో–కన్వీనర్ కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కపిల్ కుమార్, జిల్లా ఐటి ఇంచార్జ్ ఆడెపు వెంకటేష్, జిల్లా మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్, ప్రశిక్షణ మండల కన్వీనర్ గోళ్ళ రాజ్ కుమార్, జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి: మంత్రి కొండ సురేఖ



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):**
ప్రభుత్వము ప్రవేశపెడుతున్న మంచి కార్యక్రమాలు నిర్వహించాలని, గత ప్రభుత్వాల కంటే మెరుగైన పథకాలు చేపట్టాలని ప్రజల్లో మంచి పేరు సంపాదించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా గీసుకొండ గ్రామంలోని ఎస్ ఎస్ గార్డెన్ లో నిర్వహించిన ప్రజా నిధుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు . ప్రజా ప్రతినిధులు పదవులను అలంకారప్రాయంగా కాకుండా ప్రజలకు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అందజేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా , వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ నీ కలిసిన

**- ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్**



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):**
7ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ చైర్మన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ నీ గురువారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి నిర్మల, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్. కే. జగన్మోహన్ గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలను అందించి అభినందనలు తెలిపారు .స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్ నుంచి మంచి ఫలితాలు రావాలని సూచించారు.

# ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

- **కలెక్టర్‌కు సర్పంచుల సంఘం ఫిర్యాదు**
- **అభివృద్ధి పనులు నిలిపేస్తున్న ఉప సర్పంచులు..?**
- **ఉప సర్పంచుల రాజకీయాల వల్ల అభివృద్ధి ఆగుతోంది...**
- **కొత్తూరు సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ సంచలన వ్యాఖ్యలు..**



**కొత్తూరు,మార్చి12 (నేటి దర్శిని ప్రతినిధి):**
అభివృద్ధి పనులకు అడ్డం పడుతూ.. రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తూ.. గ్రామాల అభివృద్ధి జరగకుండా ఇబ్బందులు పెడుతున్న "ఉప సర్పంచ్" ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కొత్తూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు "ఎర్రోళ్ల జగన్" డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన చెక్కులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్ ల సంతకాలు అవసరం ఉండగా, పార్టీలపరమైన వివాదాలతో ఉపసర్పంచులు సంతకాలు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన ఫిర్యాదులో తెలియజేశారు. వీరి చర్యల వల్ల గ్రామీణ ప్రాంతాలలో వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీరు వంటి పనులు ముందుకు సాగక గ్రామ ప్రజలతో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పాలనపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. పార్టీపరమైన విభాగాలతో ఉపసర్పంచులు రాజకీయాలు చేస్తూ పాలనను ముందుకు సాగనివ్వకపోవడంతో పాలనా వ్యవస్థ స్తంభించిపోతుందని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపసర్పంచ్లు బ్లాక్మెయిల్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే పాలన సౌలభ్యత కోసం ఉపసర్పంచ్ ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కోరారు. ప్రత్యామ్నాయంగా గ్రామ కార్యదర్శి, లేదా మండల అభివృద్ధి అధికారికి బాధ్యతను అప్పగించాలని సూచించారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక పంపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇది గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని, అభివృద్ధిలో రాజకీయాలను దూరం చేస్తుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వార్డు సభ్యుల సంతకాలతో కూడిన ప్రతిని జిల్లా కలెక్టర్ కు ఆయన పంపించారు..

# గోదావరి నది పుష్కరాలకు 10 పుష్కర ఘాట్లు ఏర్పాటు....!



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):**
ఉమ్మడి వరంగల్ జిల్లా లో గోదావరి నది పరివాహక ప్రాంతమైన కాళేశ్వరం, రామన్నగూడెం, మంగపేట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు అభివృద్ధి చేస్తున్నారు. 2027 లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు పురస్కరించుకొని భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రామన్నగూడెం ,మల్లూరు, వెంకటాపురం, ముళ్లకట్ట ప్రాంతాల్లో కొత్తగా 10 పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. వరంగల్ వాసులకు సులభతరంగా పుష్కర స్థానాలు ఆచరించుటకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కృషి: ఎమ్మెల్యే

- **రూ.1 కోటి 35 లక్షల రూపాయల పనులకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన**
- **ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం: ఎమ్మెల్యే**



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):**
అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం స్థానిక అధికారుల సమన్వయంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. గురువారం 1వ డివిజన్ పరిధిలో రూ. 1. 35 కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో ప్రారంభించిన పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఏ బి సి కేటగిరీలుగా గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో సమన్వయం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. డివిజన్‌లలో కార్పొరేటర్లు, స్థానిక నాయకత్వం ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ తమ దృష్టికి తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణకుమారి, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, కాంగ్రెస్ నాయకులు కొంక హరిబాబు, గడ్డం శివరాం ప్రసాద్, చిర్ర రాము, రవి యాదవ్, నన్నబోయిన రమేష్ యాదవ్, అరుణ్, కమలాకర్ తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోయాలుక్కాస్ గోల్డ్ షోరూంను ప్రారంభించిన మంత్రి సురేఖ, ఎమ్మెల్యేల,సినీనటి




**ఉమ్మడి వరంగల్, మార్చి 12(నేటి దర్శిని బ్యూరో):**
వరంగల్ నగరంలోనిహన్మకొండ నక్కలగుట్ట లో నూతనంగా ప్రారంభమైన ద వరల్డ్ ఫేవరెట్ జ్యువలరీ జోయాలుక్కాస్ గోల్డ్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు, సినీ నటి అంతారా స్వర్ణఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి షో రూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం లో నిర్వహించిన ఫ్యాషన్ షో ను మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సినీనటి స్వర్ణఖర్ తిలకించారు. ఈ కార్యక్రమంలోజోయాలుక్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ థామస్ మాథ్యూ, సీఈఓ హెన్రీ జార్జ్, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపార వేత్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## . ధాన్యం ఎగుమతి ,దిగుమతులను సమీక్షించాలి !



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం ముందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

# సీఈసీ తొలగింపు నోటీసులపై 200 మంది ఎంపీల సంతకాలు..!

న్యూఢిల్లీ : మార్చి12 (నేటి దర్శిని):
దేశ చరిత్రలోనే తొలిసారి విపక్ష ఎంపీలు ఎన్నికల ప్రధాన కమిషనం జ్ఞానేశ్‌కుమార్ ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ నోటీస్ ఇవ్వబోతున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నోటీస్‌పై ఇప్పటికే దాదాపుగా 200 మంది ఎంపీలు సంతకాలు చేసినట్లు వెల్లడించాయి. అందులో 130 మంది లోక్‌సభ సభ్యులు 63 మంది రాజ్యసభ సభ్యుల ఉన్నట్లు పేర్కొన్నాయి.ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలోగానీ, రాజ్యసభలోగానీ ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికల ప్రధాన కమిషనర్ తొలగింపు నోటీస్‌పై ఎంపీలు



ఉత్సాహంగా సంతకాలు చేస్తున్నారని, ఇప్పటికే నోటీస్ ఇచ్చేందుకు అవసరమైన ఎంపీల సంఖ్య పూర్తయ్యిందని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ గురువారం చెప్పినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ నిబంధనల ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్ తొలగింపు కోరుతూ నోటీస్ ఇవ్వాలంటే ఆ నోటీస్‌పై కనీసం 100 మంది లోక్‌సభ సభ్యులు, కనీసం 50 మంది రాజ్యసభ సభ్యులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఆ సంఖ్య ఇప్పటికే దాటినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్ష ఇండి కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు ఈ నోటీస్‌పై సంతకాలు చేసినట్లు సమాచారం. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీలు కూడా సంతకాలు పెట్టినట్లు తెలుస్తున్నది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో ఆయన తొలగింపును కోరుతూ ఎంపీలు నోటీస్ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# రోజుల్లో అమెరికా యుద్ధం ఖర్చు 11 బిలియన్ల డాలర్లు


వాషింగ్టన్ మార్చి12 (నేటి దర్శిని):
ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఫిబ్రవరి 28వ తేదీన యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఆ యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లో అమెరికా సుమారు 11.3 బిలియన్ల డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. అమెరికా రక్షణశాఖకు చెందిన పెంటగాన్ ఈ విషయాన్ని ఆదేశ చట్టసభ ప్రతినిధులకు తెలియజేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొన్నది. అనూహ్య రీతిలో ఇరాన్ ఎదురుదాడి చేస్తున్న నేపథ్యంలో.. అమెరికా భారీగా తన ఆయుధ సంపత్తిని వినియోగించాల్సి వస్తున్నది. ఆయుధాలను విరివిగా వాడుతోంది. దీంతో ఖర్చు విపరీతంగా అవుతున్నట్లు అంచనాలు వేస్తున్నారు.అయితే తాజా సమాచారం ప్రకారం ఇంకా చాలా విషయాల్లో ఖర్చును మినహాయించినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆ ఖర్చును కూడా జోడిస్తే,



అప్పుడు యుద్ధం ఖర్చు తొలి వారంలోనే మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు మీడియా కథనంలో వెల్లడించారు. అమెరికా రక్షణశాఖ అధికారులు ఇదే విషయాన్ని ఆ దేశ చట్టసభ ప్రతినిధులకు కూడా చెప్పారు. కేవలం తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఆయుధాలను వాడినట్లు తెలుస్తోంది. ఇది అంచనా వేసిన దాని కన్నా అధికంగా ఉన్నట్లు తేల్చారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కోసం తొలి 100 గంటల్లోనే సుమారు 3.7 బిలియన్ల డాలర్లు ఖర్చు చేసినట్లు వాషింగ్టన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ తన రిపోర్టులో పేర్కొన్నది. రోజుకు దాదాపు 891 మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తేల్చారు. ఇరాన్ యుద్ధ ఖర్చులను ట్రాక్ చేస్తున్న ఓ వెబ్‌సైట్ ప్రకారం. గురువారం వరకు అమెరికా ఈ యుద్ధం కోసం సుమారు 17 బిలియన్ల డాలర్లు ఖర్చు చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఆ సైట్ అంచనా ప్రకారం ప్రతి రోజు యుద్ధం కోసం బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు. నిజానికి ఈ ఖర్చు ఇంకా ఎక్కువే ఉంటుందని, ఎందుకంటే సుదీర్ఘకాలం ఆలోచిస్తే, దీంట్లో వెటరన్ హెల్త్‌కేర్ ఉండదని, ఒకవేళ దాన్ని కూడా జోడిస్తే అప్పుడు ఖర్చు తడిసి మోపెడు అవుతుందని భావిస్తున్నారు.

# సూసైడ్ బోట్‌తో ఇరాన్ దాడి.. ఇరాకీ జలాల్లో భారతీయ వ్యక్తి మృతి

బాగ్దాద్ మార్చి12 (నేటి దర్శిని):
ఇరాక్ సముద్ర జలాల సమీపంలో అమెరికాకు చెందిన ఆయిల్ ట్యాంకర్‌ను సూసైడ్ బోట్( ద్వారా ఇరాన్ పేల్చివేసింది. చమురు ట్యాంకర్‌పై అండర్ వాటర్



డ్రోన్ అటాక్ జరిగిన ఘటనలో ఓ భారతీయ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయిల్ ట్యాంకర్ సేఫ్‌సీ విష్ణుపై ఇరాన్ అటాక్ చేసింది. ఇరాన్ ఆధీన జలాల్లో ఉన్న ఖోర్ అల్ జుబైర్ పోర్టు వద్ద ఈ దాడి జరిగింది. హోర్ముజ్ జలసంధి నుంచి వెళ్లే ప్రతి ఇంధన ట్యాంకర్‌ను పేల్చివేస్తామని ఇరాన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ ఇంధన నౌకలో ఉన్న మరో 15 మంది భారతీయ సిబ్బందిని సురక్షితంగా తరలించారు.బాగ్దాద్‌లోని భారతీయ ఎంబసీ ఈ విషయాన్ని పేర్కొన్నది. ఆ దాడికి పాల్పడింది తామే అని ఇరాన్ బాధ్యత ప్రకటించింది. పెర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో తాజాగా రెండు ఆయిల్ ట్యాంకర్లను అండర్‌వాటర్ డ్రోన్ అటాక్‌తో పేల్చినట్లు ఇరాన్ వెల్లడించింది. సేఫ్‌సీ విష్ణుతో పాటు జెఫిరోస్ నౌకలను ఇరాన్ అటాక్ చేసింది. అమెరికాకు చెందిన సేఫ్‌సీ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ సేఫ్‌సీ విష్ణు నౌక చెందింది. ఇరాక్‌లోని అధికారులు, భారతీయ నావికులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు భారతీయ ఎంబసీ పేర్కొన్నది.

# కుదేలవుతున్న శ్రీలంక తేయాకు పరిశ్రమ



కొలంబో: మార్చి12 (నేటి దర్శిని):
పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో శ్రీలంక తేయాకు పరిశ్రమ కుదేలవుతోందని అధికారులు గురువారం తెలిపారు. వారానికి 10మిలియన్ల డాలర్ల నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వ్యాపారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తేయాకు సరఫరా కోసం ఆర్డర్లు ఉన్నాయని, అయితే యుద్ధం, ఇతర సమస్యలతో సరఫరా చేయలేకపోతున్నామని అన్నారు. శ్రీలంక టీ ఎగుమతుల్లో పశ్చిమాసియా దేశాలు సుమారు 52శాతం వాటా కలిగి ఉన్నాయి. 2025 గణాంకాల ప్రకారం.. సుమారు 125 మిలియన్ కిలోల టీపొడి పశ్చిమాసియా దేశాలకు ఎగుమతైంది. దీని విలువ 750మిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా. ఇరాన్, ఇరాక్, లిబియా, టర్కీ, సౌదీ అరేబియా, సిరియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లు టీని ప్రధానంగా దిగుమతి చేసుకుంటాయని ఆ ప్రకటన తెలిపింది. లిబియా, టర్కీలకు ఆఫ్రికా ద్వారా తేయాకు పొడిని సరఫరా చేయవచ్చని, అయితే రవాణాఖర్చులు భారంగా మారనున్నాయని తెలిపారు.

# మోడీజి-ఎల్‌పిజి'

## ప్రతిపక్షాల నిరసన

న్యూఢిల్లీ : మార్చి12 (నేటి దర్శిని):
'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్ (పేరు-నరేంద్రమోడీ, పని- లంగిపోవడం)', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంకగాంధీ



సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు.

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన స్వర్ణను కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంకుష్



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ను హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్ షాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ మరింత అభివృద్ధి చెందుతూ, మహిళలకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం మహిళా కాంగ్రెస్ బలంగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా మహమ్మద్ పాల్గొన్నారు.

## ఓరుగల్లు పర్యాటక ప్రాంత అభివృద్ధికి మాస్టర్ ప్లాన్....!



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):** ఓరుగల్లు కు పర్యాటకులను ఆకర్షించేలా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది. 2026 ,30 నాటికి ఏకో టూరిజం , ట్రైబల్ వెల్ఫేర్ ,వాటర్ ఫాల్స్, వృత్తి కళలు ,చారిత్రక దేవాలయాల అభివృద్ధికి బెంగళూరుకు చెందిన ఓ ప్రైవేట్ సంస్థతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. వరంగల్, హనుమకొండ, ములుగు ప్రాంతాల అభివృద్ధికి పబ్లిక్ అండ్ ప్రైవేట్ వాటా సమన్వయంతో అధిక నిధులు సమకూర్చుకునే విధంగా అడుగులు పడుతున్నాయని పలువురు పేర్కొన్నారు.

## వరంగల్ నగర కూరగాయల మార్కెట్లో స్వచ్ఛ కార్యక్రమం...!




**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):** గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఉద్యోగులు కూరగాయల మార్కెట్ వ్యాపారులు శుభ్రం చేశారు. మార్కెట్ కు కూరగాయలకు వచ్చిన వినియోగదారులు మాట్లాడుతూ నెలకు ఒకసారి ఇలా చేస్తే కూరగాయల మార్కెట్ శుభ్రంగా ఉండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆజం జాహి కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా



**ఉమ్మడి వరంగల్, మార్చి 12 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని ఆజంజాహి మిల్ కార్మికులకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కార్మికులు గురువారం వెంకట్రామ జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టారు. కార్మికులకు 200 గజాల నివాస గృహాలను వెంటనే అందించాలని, సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీని ఇప్పటికి నెరవేర్చలేదని, 20 సంవత్సరాలుగా పోరాడుతున్నామని ,2021 లో సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిన స్థలాలు ఇవ్వలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికులు ధర్నా చేయడంతో నర్సంపేట కు వెళ్లే బస్సులు, వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ప్రయత్నించారు .

# సంసద్ క్రీడ మహోత్సవం పోస్టర్ విడుదల

- పాల్గొన్న పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





**మిడ్జిల్, మార్చి 12, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ):** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కళాభవన్‌లో బిజెపి జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి "సంసద్ క్రీడా మహోత్సవం" కార్యక్రమం గురించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం "సంసద్ క్రీడా మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా మహోత్సవం భాగంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి మండల స్థాయిలో క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో రన్నింగ్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులతో అసెంబ్లీ స్థాయిలో పోటీలు నిర్వహించి, అక్కడ గెలిచిన వారితో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. అసెంబ్లీ స్థాయిలో క్రికెట్ మ్యాచ్‌లు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. అనంతరం పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎన్ రాజేశ్వర్, బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్ నాథ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "సంసద్ క్రీడా మహోత్సవం" పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు స్ఫూర్తిని పెంపొందించేందుకు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం "సంసద్ క్రీడా మహోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా మహోత్సవం భాగంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి మండల స్థాయిలో క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో రన్నింగ్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులతో అసెంబ్లీ స్థాయిలో పోటీలు నిర్వహించి, అక్కడ గెలిచిన వారితో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. అసెంబ్లీ స్థాయిలో క్రికెట్ మ్యాచ్‌లు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. అనంతరం పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎన్ రాజేశ్వర్, బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్ నాథ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "సంసద్ క్రీడా మహోత్సవం" పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి పరుగులు





- చింతపల్లి మండలానికి 36 మహిళా సమాఖ్య సంఘ భవనాలు
- అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన



**చింతపల్లి, మార్చి 12 నేటి దర్శిని ప్రతినిధి :** ప్రజాపాలనలో భాగంగా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. చింతపల్లి మండలంలోని దేన్య తండా, బోత్య తండా, బాలాజీ తండా, చింతపల్లి, ధైర్యపురి తండాలలో ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతపల్లి మండలానికి మొత్తం 36 మహిళా సమాఖ్య సంఘ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం నెల్వలపల్లి గ్రామం నుంచి మల్లపురాజుపల్లి వరకు రూ.4 కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. గొడ్డటి మల్లమ్మ రాములు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీ తండా, చింతపల్లి గ్రామాల్లో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల పరిధిలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కర్మేడ్ గ్రామ పరిధిలోని శ్రీ గణపతి, సురమంబ, కంటమహేశ్వర, రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పేదల గుండెల్లో సంతోషం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఆశయాలతో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాకుండా పేదవాడి సొంతింటి కలను సాకారం చేసే కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**మిడ్జిల్, మార్చి 12, (నేటి దర్శిని ప్రతినిధి):** ఊరుకొండ మండలంలోని మాదారం పరిధిలోని చెన్నాయపల్లిలో మండల అధ్యక్షులు కే.రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులకి 5 లక్షల రూపాయలు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు అభివృద్ధి ప్రదాత డీకే.అరుణమ్మ విడుదల చేసిన సందర్భంగా సిసి రోడ్డు పనులను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి




జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి పరశురాములు ఉపాధ్యక్షులు వెంకటేష్, రవీందర్, భూత్ అధ్యక్షులు మల్లేష్ రవీందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శంకర్ రెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీను చలపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతపల్లి మండలంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

● ఉపాధి హామీ పనులపై సమీక్ష -- ప్రజల అభిప్రాయాల స్వీకరణ




**చింతపల్లి, మార్చి 12 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్సింగ్ అధికారి డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల చారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు పారదర్శకంగా అమలు కావాలని తెలిపారు. ప్రజలకు కేటాయించిన పనులు, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై సామాజిక తనిఖీలు నిర్వహించడం ద్వారా లోపాలను గుర్తించవచ్చని చెప్పారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా ప్రజావేదికలో వెల్లడించాలని సూచించారు. ఒంబుడ్స్‌మెన్ మహ్మద్ గౌరీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతకు సామాజిక తనిఖీలు కీలకమని పేర్కొన్నారు. పనుల అమలులో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఏపీవో శౌరి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. పనుల అమలులో వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నమోదు చేసి వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా చేపట్టిన పనులపై చర్చించి ప్రజల అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. నమోదైన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



బిజెపి యువ నాయకుడు దుడ్డు నాగరాజు గారి సోదరి వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, బిజెపి వాడ్యాల్ గ్రామ అధ్యక్షులు నరేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది..
(నేటి దర్శిని ప్రతినిధి)మిడ్జిల్




నూతన దంపతులను ఆశీర్వదించిన శ్రీ ఇందు యూనివర్సిటీ తోటి స్నేహితురాలు వివాహానికీ హాజరై స్నేహితులు.. నూతన వధువరులాకు సంతోషం తో అవధులు లేని ప్రేమానురాగాలతో.. మీ వైవాహిక జీవితం ఆనందంగా నిండు నూరేళ్లు , పిల్ల పాపలతో కళకళం ఉండాలని ఆశీర్వదించిన శ్రీ ఇందు యూనివర్సిటీ తోటి విద్యార్థులు పాల్గొన్నారు.
(నేటి దర్శిని ప్రతినిధి మిడ్జిల్ )

# లౌక్యశ్రీ హాస్పిటల్‌లో మెగా సర్జికల్ క్యాంప్

● ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా తల్లి--శిశు ఆరోగ్య సేవలు


**చింతపల్లి, మార్చి 12 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలం గోడకొండ్లలోని లౌక్యశ్రీ హాస్పిటల్‌లో ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తల్లి--శిశు ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ తెలిపారు. మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి మెగా సర్జికల్, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం మార్చి 10 నుండి మే 20 వరకు కొనసాగనుందని తెలిపారు. ఈ కాలంలో మహిళలు, పిల్లలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్సలు అందించనున్నట్లు చెప్పారు. క్యాంప్‌లో భాగంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను రూ. 14,999కు ప్రత్యేక రాయితీతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ల్యాప్రోస్కోపిక్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ రూ. 24,999, సాధారణ కాన్పు రూ. 14,999, సిజేరియన్ కాన్పు రూ. 29,999, హిస్టరెక్టమీ రూ. 34,999, ల్యాప్రోస్కోపిక్ హిస్టరెక్టమీ రూ. 39,999కు వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం 95424 43633 నంబర్‌ను సంప్రదించాలని డాక్టర్ రాజేష్ సూచించారు. ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.




# 10వ తరగతి(SSC)పరీక్షల సందర్భంగా 163 BNSS సెక్షన్ అమలు

● జిల్లా ఎస్పీ డి. జానకి ఐపిఎస్



**మిడ్జిల్,మార్చి 12, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :** మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న పదవ తరగతి (ఎస్ఎస్‌సీ) వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ 163 BNSS సెక్షన్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించారు.
ఈ ఆంక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్ష జరిగే ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల సమీపంలో కర్రలు, రాళ్లు, ఆయుధాలు తీసుకెళ్లడం, పరీక్షలకు సంబంధించిన నిషేధిత కాగితాలు కలిగి ఉండటం నేరమని తెలిపారు. అలాగే పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి జానకి హెచ్చరించారు.

# హలాల్ వద్దు.. జట్కానే మన పద్ధతి

● చింతపల్లి గట్టు మైసమ్మ తల్లి ఆలయం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు

**చింతపల్లి, మార్చి 12 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండల కేంద్రం మరియు పరిసర ప్రాంత హిందూ కుటుంబ సభ్యులకు గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా సంప్రదాయ జట్కా పద్ధతినే అనుసరించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పిలుపునిచ్చారు. హిందూ సంప్రదాయం ప్రకారం అమ్మవారికి మొక్కులు చెల్లించే సమయంలో జట్కా పద్ధతిలోనే ఏటను సమర్పించడం ఆచారం అని తెలిపారు. హలాల్ విధానం ఇతర మతాలకు చెందిన పద్ధతి కావడంతో దానిని అనుసరించరాదని భక్తులకు సూచించారు. హలాల్ పద్ధతిలో ఏటను సమర్పిస్తే అమ్మవారికి నైవేద్యం ఎక్కదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చింతపల్లి బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో "హలాల్ చేయవద్దు -- జట్కా పద్ధతినే అనుసరించండి" అనే సందేశంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. హిందూ భక్తులు సంప్రదాయాన్ని పాటిస్తూ జట్కా పద్ధతిలోనే ఏటను సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా "మైసమ్మ తల్లి మాతాకీ జై", "భారత్ మాతాకీ జై", "జై శ్రీరామ్" నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ చింతపల్లి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# ఆమనగల్ లో అంబులెన్స్ సేవలను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ

● ముఖ్య అతిథిగా తల్లోజు ఆచారి



**ఆమనగల్,మార్చి12(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కొరకు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతనంగా అంబులెన్స్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచారి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర వైద్య సేవలను త్వరితగతిన అందించేందుకు ఈ నూతన అంబులెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ అంబులెన్స్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్లు మేడిశెట్టి శ్రీధర్,చెక్కల లక్ష్మణ్,శ్రీకాంత్ సింగ్,చెన్నకేశవులు,గోరటి నరసింహ,రవి రాథోడ్,విష్ణు,పద్మ ప్రశాంత్,కల్వకుర్తి నియోజకవర్గ బిజెపి నాయకులు,స్థానిక బిజెపి కార్యకర్తలు,పట్టణ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలి

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త

**చైతన్యపురి, మార్చి12 (నేటి దర్శిని):** చైతన్యపురి కమ్యూనిటీ హాల్‌లో "ఓం శ్రీ మాత్రే నమః" సంస్థ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్ గుప్త, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీనివాస్ గుప్త, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 75 % మున్సిపల్ చైర్మన్ గా , కౌన్సిలర్ లుగా అవకాశం కల్పించాడు అని ఆయన అన్నారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని ఆయన అన్నారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు విశేషమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.





"పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్ – 2026"లో భాగంగా.. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి వక్తల ప్రశిక్షణ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.
( నేటి దర్శిని ప్రతినిధి): మిడ్జిల్

# దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్





**దిల్‌సుఖ్‌నగర్,మార్చి12 (నేటి దర్శిని):** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో దిల్?సుఖ్?నగర్ లోని దిల్?సుఖ్?నగర్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో గురువారం 'సైన్స్ ఫెయిర్' అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ విజేత రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల విద్యార్థుల వరకు వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి వినియోగం, రోబోటిక్స్, స్మార్ట్ సిటీ నమూనాలు మరియు వ్యర్థాల నుండి సంపద తయారీ వంటి వినూత్న అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను విద్యార్థులు ఎంతో ఆత్మవిశ్వాసంతో వివరించారు. పాఠశాల డైరెక్టర్ విజేత రెడ్డి, ప్రిన్సిపల్ రీమా ముఖర్జీ, ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య ప్రతి స్టాల్‌ను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించి వారి ఆలోచనా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విజేత రెడ్డి మాట్లాడుతూ..నేడు మన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ఫెయిర్‌ను చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నారు. ఇంతటి అద్భుతమైన ప్రదర్శనను సిద్ధం చేసిన విద్యార్థులందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సైన్స్ అనేది కేవలం పుస్తకాల్లో ఉండే పాఠం కాదని, అది నిత్యం మన చుట్టూ జరిగే ఒక ప్రక్రియ అని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు అనే విషయాన్ని ఈ ప్రదర్శన మరోసారి నిరూపించిందని, విద్యార్థుల్లోని జిజ్ఞాస, కొత్త విషయాలను తెలుసుకోవాలనే తపనే వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ఆకాంక్షించారు. ముఖ్యంగా పర్యావరణ సమస్యలకు పరిష్కారాలు చూపేలా రూపొందించిన మోడల్స్ చాలా వినూత్నంగా ఉన్నాయని ఆమె కొనియాడారు. కేవలం మార్కుల కోసమే కాకుండా, జ్ఞానం కోసం చదవాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రతి చిన్న ప్రయోగం ఒక పెద్ద ఆవిష్కరణకు పునాది కావాలని, థామస్ ఆల్వా ఎడిసన్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సైన్స్ ఫెయిర్ విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి మరియు తల్లిదండ్రులకు విజేత రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రీమా ముఖర్జీ, ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం

● ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి బాలానగర్ ఎస్సై లెనిన్




**మిడ్జిల్, మార్చి 12, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి.. ఆదేశాల మేరకు.. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జరుగుతుంది. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ఇతర వాహనదారులు తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఎస్సై లెనిన్ తెలిపారు. వాహనదారులకు కంటి చూపు చాలా ముఖ్యమైనది కావున, అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరానికి హాజరై తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని అన్ని వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బాలానగర్ ఎస్సై లెనిన్ విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి12 (నేటి దర్శిని):** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్‌లి వెడ్స్ లలితశ్రీ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదబ్బీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ వేడుకలు...

● ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరు





**వనస్థలిపురం, మార్చి12 (నేటి దర్శిని):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రోడ్డులో ముదబ్బీర్ అలీఖాన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ ఇఫ్తార్ పార్టీలో ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ వంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, మధు గౌడ్, నవీద్, సంజయ్, కిషోర్ కుమార్ తదితర భారస నాయకులు, ముస్లిం పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పున్నా నిర్మల గణేష్ నేత పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం





**మహేశ్వరం, మార్చి12 (నేటి దర్శిని):** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పున్నా నిర్మల గణేష్ నేత గారి పుట్టినరోజు సందర్భంగా గురువారం సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ (వి.ఎం) హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులకు పండ్లు మరియు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో కొనసాగుతూనే సామాజిక బాధ్యతగా నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. పున్నా నిర్మల గణేష్ నేత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, వి.ఎం స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహ రెడ్డి, సెక్రటరీ ప్రసాద్, అకాడమీ కోఆర్డినేటర్ మాధురి, జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత




**గోదావరిఖని: మార్చి12(నేటి దర్శిని):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో మరణించిన హోంగార్డులు డి.తిరుపతి, ఎం.రాములు లకు తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున మంజూరైన చెక్కులను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్ వారి కార్యాలయంలో గురువారం హోంగార్డుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవాని విజయవంతం చేయాలి

● నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి



**నల్గొండ,మార్చి 12( నేటి దర్శిని):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వయంగా స్థాపించిన సామాజిక విప్లవ సైన్యం 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' (ూ×ూాణ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మార్చి 13న జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఆ సంస్థ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి పిలుపునిచ్చారు. 1924 మార్చి 13న బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆత్మగౌరవ రక్షణ కోసం, సామాజిక సమానత్వం కోసం ఈ క్రమశిక్షణతో కూడిన దళాన్ని ఏర్పాటు చేశారని, నేటితో ఈ సంస్థ విజయవంతంగా 99 ఏళ్లు పూర్తి చేసుకుని చారిత్రాత్మకమైన 100వ సంవత్సరంలోకి (శతాబ్ది వసంతం) అడుగుపెడుతుండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మరియు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని, సమత సైనిక్ దళ్ నీలి జెండాను ఆవిష్కరించి బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పునరంకితం కావాలని ఆయన కోరారు. అంటరానితనం, కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా అంబేద్కర్ రూపొందించిన ఈ దళం శతాబ్ది ఉత్సవాలలో బహుజన మేధావులు, అంబేద్కర్ వాదులు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మద్దిమడుగు భిక్షపతి గారు విజ్ఞప్తి చేశారు.

## సతీష్ యాదవ్ జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు అల్పాహారం






**ఎల్.బి.నగర్, మార్చి12 (నేటి దర్శిని):** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అనాథ పిల్లలకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. సమితి సభ్యుడు సతీష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అనాథ పిల్లల పాఠశాలలో కేక్ కట్ చేసి తన పుట్టినరోజును ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు అల్పాహారం పంపిణీ చేసి వారితో సమయం గడిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, సభ్యులు సునీల్ దారాడే, సురేష్ ధావలే తదితరులు పాల్గొని సతీష్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## 6 ప్యాక్ లుక్‌తో ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చిన చైతు

### 'వృష కర్మ' కోసం బీస్ట్ మోడ్‌లోకి మారిన నాగ చైతన్య ..

అక్కినేని వారసుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుసగా వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది.తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. "దీవఅస్త్రూతీయబల" అనే క్యాప్షన్‌తో ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానులు ఫైర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. "అన్నా నీ మూవీ కోసం వెయిటింగ్", "వృషకర్మ ఇన్ యాక్షన్", "చైతు ట్రాన్స్‌ఫర్మేషన్ సూపర్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అలాగే ఈ కొత్త లుక్‌కు కారణమైన ఫిట్‌నెస్ ట్రైనర్ కూడా స్పందిస్తూ, "నీ ఈ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో నా వంతు పాత్ర ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని రిప్లై ఇవ్వడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.




## ఆసక్తికరంగా 'దీవాన' టీజర్

### ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు!..

టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా "ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు" మరియు "అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా" వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హా మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

## హిట్ కోసం ఎదురుచూస్తున్న బ్యూటీ..

చాలా మంది ముద్దుగుమ్మలు సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లో హీరోయిన్స్ పాత్రలు చాలా వరకు తక్కువ ఉంటున్నాయి. దాంతో సినిమాలతో పాటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రకరకాల ఫోటో షూట్స్, వీడియోలతో అభిమానులను కవ్విస్తున్నారు.అలాంటి వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. టాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే హీరోయిన్‌గా మంచి గుర్తుంపు తెచ్చుకుంటుంది ఈ చిన్నది విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ చిన్నది. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచేస్తూ నెటిజన్స్‌ను దర్శక నిర్మాతలను ఆకర్షిస్తుంది. పై ఫోటో క్యూట్ లుక్‌లో కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? చేసింది తక్కువ సినిమాలే కానీ క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. గ్లామర్ డోస్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తున్న ఈ హీరోయిన్ ఎవరో కనిపెట్టారా.? ఆమె మరెవరో కాదు టాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రలు చేసింది అనన్య. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మల్లేశం సినిమాలో అనన్య తన నటనతో ఆకట్టుకుంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌తో మంచి క్రేజ్ తెచ్చుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూనే ఉంది అనన్య. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేకపోతున్నాయి. ప్రస్తుతం అనన్య భారీ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో అనన్య చేసే రచ్చ అంతా ఇంతా కాదు. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లను కవ్విస్తుంది అనన్య. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ నెటిజన్స్ కు కిర్రెక్కిస్తున్నాయి.





## కీరవాణి కొడుకుతో పీకల్లోతు ప్రేమ...

### బలగం హీరోయిన్ పెళ్లి వార్తలు వైరల్

తెలుగు సినీ పరిశ్రమలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఆ తర్వాత హీరోయిన్‌గా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చిన్నప్పుడే పలు సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, పెద్దయ్యాక హీరోయిన్‌గా కూడా వరుస అవకాశాలు అందుకుంటోంది. హీరోయిన్‌గా ఆమె చేసిన మసూద, బలగం, ఉస్తాద్ వంటి సినిమాలు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాయి. ముఖ్యంగా 'బలగం' సినిమా భారీ విజయాన్ని సాధించడంతో కావ్యకు మరింత క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం కూడా ఆమె పలు కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా కావ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటోంది. ఆమె పోస్ట్ చేసే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.ఇదిలా ఉంటే ప్రస్తుతం కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పెద్ద కుమారుడు, గాయకుడు ,సంగీత దర్శకుడు కాళ భైరవతో కావ్య ప్రేమలో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కాల భైరవ మొదట గాయకుడిగా తన కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు సంపాదించాడు. తర్వాత సంగీత దర్శకుడిగా కూడా తన ప్రతిభను చూపిస్తూ వరుసగా సినిమాలకు సంగీతం అందిస్తున్నాడు. తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ టాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకుంటున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా కాల భైరవ మరియు కావ్య కళ్యాణ్ రామ్ మధ్య స్నేహం ప్రేమగా మారిందని టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ చాలా కాలంగా డేటింగ్ చేస్తున్నారని, ఇప్పటికే ఇరు కుటుంబాలు కూడా వారి ప్రేమను అంగీకరించాయని వార్తలు వస్తున్నాయి. ఇక ఈ ఏడాదిలోనే వీరి పెళ్లి జరిగే అవకాశం ఉందని కూడా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కీరవాణి కుటుంబంలో మరో పెళ్లి కూడా జరిగింది. ఆయన చిన్న కుమారుడు సింహా కోడూరి ప్రముఖ నటుడు మురళి మోహన్ మనవరాలిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పెద్ద కుమారుడు కాల భైరవ పెళ్లి కూడా జరగబోతుందన్న వార్తలు వినిపిస్తుండటంతో ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై కావ్య కళ్యాణ్ రామ్ లేదా కాల భైరవ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో వీరి ప్రేమ, పెళ్లి వార్తలు నిజమా కాదా అన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## నాకు ఎక్కువగా అలాంటి పాత్రలే వస్తున్నాయి.

### నటి హరితేజ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు హరితేజ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరియల్స్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. పలు టీవీషోలో కనిపించి మెప్పించింది. అలాగే సినిమాలతో పాటు బిగ్ బాస్ గేమ్ షోలోనూ కనిపించి ఆకట్టుకుంది. మనసు మమత, రక్త సంబంధం, అభిషేకం, తాళి కట్టు శుభవేళ, శివరంజని, కన్యాదానం ఇలా పలు సీరియల్స్ లో నటించింది హరితేజ. అలాగే సినిమాల్లోనూ చక్కటి పాత్రలు చేసి మెప్పించింది. ముఖ్యంగా అ ఆ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అఆ సినిమాతో వెండితెర పై మంచి గుర్తింపు తెచ్చుకుంది హరితేజ. ఈ సినిమాలో హీరోయిన్ సమంత పనిమనిషిగా నటించింది. అలాగే తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంది హరితేజ.ప్రస్తుతం లేచింది మహిళా లోకం అనే సినిమాలో నటిస్తుంది హరితేజ. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ లో ఆమె మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మీరు చాలా సినిమాల్లో పనిమనిషి పాత్రల్లోనే కనిపిస్తున్నారు. దానికి ఏదైనా ప్రత్యేకమైన కారణం ఉందా.? అని ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆమె ఆసక్తికర సమాధానం తెలిపారు. ఆ పాత్రకు తాను బ్రాండ్ అంబాసిడర్‌లా మారిపోయానని సరదాగా అన్నారు హరితేజ, కాగా చాలా మంది రచయితలు ఆ పాత్రలు రాస్తున్నప్పుడు నన్నే ఊహించుకుని రాస్తున్నారు. వాళ్ళ ఆలోచన మార్చితే నా పాత్రలు కూడా మారుతాయి చెప్పుకొచ్చింది హరితేజ. అలాగే తాను ఇటీవలే వేరే పాత్రలు కూడా చేశానని తెలిపింది.. అయితే ఒక పాత్రతో ముద్రపడితే దాన్ని మార్చుకోవడం కష్టమే.. జనాలకు అలానే ముద్రపడిపోతాము.. ఇక పై ఇలాంటి పాత్రలు తగ్గిపోవచ్చు అని తెలిపింది హరితేజ. అదేవిధంగా ఒకేరకమైన పాత్రలు చేయాలని నేను ఎప్పుడూ ఫిక్స్ అవ్వను.. ఏపాత్ర వచ్చినా దానికి న్యాయం చేయాలనే చూస్తాను.. ఇతర పాత్రలు వస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపింది హరితేజ.


Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365